క్లుప్తంగా

'పది' పరీక్షలకు 12 మంది గైర్హాజరు

మొవ్వ: మొవ్వ మండలంలోని ఆరు గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రెండో రోజైన మంగళవారం ప్రశాంతంగా సాగాయి. 643 మంది విద్యార్థులకు గాను 631 మంది హాజరయ్యారు. 12 మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు.

చలివేంద్రాలతో ప్రయాణికులకు మేలు



మొవ్వ: చలివేంద్రాలు ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఎండలు ముదురుతున్న తరుణంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కూచిపూడి ఎస్ఐ టీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మొవ్వ బస్టాండ్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని ఎస్ఐ వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ వలివేటి లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ గార్లపాటి వెంకటరత్నం, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఎండురి జగన్మోహనరావు, సభ్యులు మాటూరి వెంకటేశ్వరరావు, పువ్వాడ సురేష్, నందిపాటి వెంకట నాగ రమేష్, కంతేటి నవీన్ పాల్గొన్నారు.

అంకమ్మతల్లి ఆలయంలో దేవీ హోమం



పామర్రు: స్థానిక విజయవాడ రోడ్డులోని అంకమ్మతల్లి ఆలయంలో దేవీ హోమం మంగళవారం నిర్వహించారు. తొలుత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాధికాలను చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తుల చేత దేవీ హోమాన్ని జరిపించారు. అనంతరం కొర్రపాటి విజయలక్ష్మి, శ్రీనివాస్, శ్రీదేవి, గాయత్రి, షణ్ముఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ కమిటీ అధ్యక్షుడు వరదా అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.పాండురంగారావు, ఉమా మహేశ్వరరావు, మేకా పేరయ్య, తోట రమేష్ పాల్గొన్నారు.

దాత సాయంతో విద్యార్థులకు కూలింగ్ వాటర్



గుడివాడరూరల్: యాదవసేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ఏకేటీపీ గరల్స్ మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు కూలింగ్ వాటర్‌ను దాత, ఎస్ఐ పి.నాగకల్యాణి ఆర్థిక సహకారంతో మంగళవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వెంకట నాగబాబు, తిరుపతయ్య, తాతారావు, హరిబాబు, సత్యం, హెచ్ఎం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి తమలపాకుల పూజ



మచిలీపట్నం టౌన్: నగరంలోని ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి మంగళవారం తమలపాకులతో పూజలు చేశారు. భక్తుడు గుంటుపల్లి బాబూరావు ఏర్పాటు చేసిన పానకాన్ని భక్తులకు పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

ఏసుమార్గం అనుసరణీయం

కైకలూరు: సర్వమానవాళికి ఏసుమార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పేర్కొన్నారు. పల్లెవాడలో మరనాత ఆధ్వర్యంలో మోక్ష మార్గోపదేశ పండుగ మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కరుణామయుని శాంతి, ప్రేమ, కరుణా మార్గంలో అందరూ నడవాలని అన్నారు. పేద, బడుగు వర్గాల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ సహకరించాలని కోరారు. సర్పంచ్ దుట్టా మణి, ఎంపీటీసీ సభ్యుడు సాదు కొండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి పాట్రిక్ పాల్, మహ్మద్ గాలబ్ బాబు, ఫాదర్ దేవపాలన శ్రీమతి సరళ, మార్గోపదేశకులు ఇమ్మానియేలు, రాజు, సుజీవరావు, శామ్యూల్ మిలాంగ్టన్ పాల్గొన్నారు.

గుడివాడలో జోరుగా అభివృద్ధి పనులు

- రూ.26 కోట్లతో పనులు
- శివారు ప్రాంతాలకు మహర్దశ



పట్టణంలో నిర్మించిన బీటీ రోడ్డు



వేగంగా సాగుతున్న రోడ్ల మరమ్మతులు

గుడివాడ టౌన్: పట్టణంలో రోడ్ల అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రెండు సంవత్సరాలు కరోనా కష్టాలు అనంతరం పేదలకు ఇచ్చిన సొంత ఇల్లు ఏర్పాటు మాట నిలుపుకునేందుకు వేలకోట్లలో నిధులు వెచ్చించి టిడ్కో గృహాల నిర్మాణం, వసతులు, జగనన్న కాలనీలు మెరక చేయడం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పలు పనులు పూర్తి

రూ.12 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, రూ. 22 కోట్లతో ఆర్టీసీ నూతన బస్టాండ్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు పూర్తిచేసిన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరారావు(నాని) ప్రస్తుత ప్రజల సమస్య అయిన అంతర్గత రోడ్లు , ఇతర అభివృద్ధి పనులపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా పట్టణ శివారు ప్రాంతాలైన దనియాల పేటలో సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ. 11.11 కోట్లు, పట్టణంలోని గౌరీ శంకర సెంటర్ నుంచి బ్రహ్మకుమారి సమాజం రోడ్డు వరకు రూ. 83 లక్షలు, పామర్రు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి గుడ్‌మెన్ పేటలోని అలీం షాపు వరకు రూ. 82 లక్షలతో సీసీ రోడ్డు, మందపాడు న్యూ కాలనీలోని అన్ని సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3.98 కోట్లు, వాంబే కాలనీలోని అన్ని సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 4.05 కోట్లు, ఇందిరానగర్ కాలనీలోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.98 కోట్లు ఇవి కాక పట్టణంలోని 1, 6, 25, 29 వార్డులలో కల హిందూ శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.99 లక్షలు మొత్తం రూ. 26.54 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే టెండర్లు పూర్తి కావడం, శంకుస్థాపనలు జరగడం, పనులు ప్రారంభించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేసిన వాంబే కాలనీ, మందపాడు కాలనీ, ఇందిరా నగర్ కాలనీలలో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయి. ఆయన మృతి అనంతరం పాలించిన కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఈ ప్రాంతాలను పట్టించుకోలేదు. దీంతో ఈ ప్రాంతపు రోడ్లు అధ్వానంగా మారాయి. ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం, పనులు ప్రారంభించడంతో శివారు ప్రాంతాలైన ఇందిరానగర్ కాలనీ, దనియాలపేట, మందపాడు కాలనీ, వాంబే కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నా చిరకాల వాంఛ నెరవేరుతుంది



మా కాలనీ ఏర్పడి సుమారు 20 ఏళ్లు పూర్తవుతోంది. అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం, ఖచ్చా డ్రైయిన్ల ఏర్పాటు చేశారు. ఆయన మృతి అనంతరం రోడ్ల విషయం పట్టించుకున్న నాథుడే లేడు. 2019 ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరారావు(నాని) తనను గెలిపిస్తే దనియాల పేటలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, ఓటు అడిగేందుకు మీ ప్రాంతానికి వస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలుపుకుంటూ రూ.11.11 కోట్ల నిధులు తీసుకొచ్చి నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయం. ఆయనకు సహకరిస్తాం.

– మెరుగుమాల వెంకటేశ్వరరావు, దనియాలపేట

వైఎస్సార్ కాలనీ ఇచ్చారు, కుమారుడు రోడ్లు వేయిస్తున్నాడు



ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2లో భాగంగా వాంబే కాలనీ, ఇందిరానగర్ న్యూ కాలనీలలో స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించారు. హౌసింగ్ బోర్డు నిధులతో తాత్కాలిక రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. అంతే ఆ తదుపరి వచ్చిన ప్రభుత్వాలు మా కాలనీ సమస్య పట్టించుకోపోవడంతో రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఇచ్చిన మాట నిలుపుకుంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.6.94 కోట్లు మంజూరు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కొడాలి నానీకి వాంబే కాలనీ, ఇందిరానగర్ న్యూ కాలనీ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటాం.

– కలపిండి శివ, వాంబే కాలనీ

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు



మాట్లాడుతున్న శ్రీదేవి

పామర్రు: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకుంటున్నామని పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తమ హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘ ప్రవర్తన నియమావళితో పాటు మోడల్ కోడ్ సక్రమంగా అమలు జరిగేలా చూసేందుకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. ఆయా బృంద అధికారులు ఈ నెల 16 నుంచి మే 13వ తేదీ వరకు విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలన్నారు. కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా గ్రామాల్లో ఎవరు కూడా తమ అనుమతి లేనిదే ఎక్కడా కూడా బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయరాదని పేర్కొన్నారు.

వేలంపాట వాయిదా

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి చెందిన వివిధ అంశాలకు సంబంధించి బుధవారం జరగాల్సిన బహిరంగ వేలం పాటను వాయిదా వేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎస్.సంధ్య మంగళవారం తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నిబంధనల మేరకు ఈ వేలంపాట వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చరణ్‌చంద్

పామర్రు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం-2 ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జమీగొల్వేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చరణ్‌చంద్ అన్నారు. పామర్రు-4 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం-2ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి సర్వేలను నిర్వహించి, గుర్తించిన రోగులకు ఉచితంగా వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘ కాలిక రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు నెలకు సరిపడా అందజేస్తున్నామన్నారు. షుగరు, బీపీ, థైరాయిడ్ తదితర వ్యాధులతో పాటు విజయవాడ కాపిటల్ హాస్పిటల్‌కు చెందిన జనరల్ మెడిసన్ స్పెషలిస్టు డాక్టర్ ప్రణవ్ రాఘవ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు దుర్గా శ్రావణి, ఆరోగ్యశ్రీ నాగరాజు, సీహెచ్ఓ కుసుమ, ఏఎన్ఎంలు రోహిణీకుమారి, స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఉప్పరగూడెంలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి

ముదినేపల్లి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ కోరారు. మండలంలోని పెదగొన్నూరు పంచాయతీ పరిధిలోని ఉప్పరగూడెం, విశ్వనాద్రిపాలెంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్న జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితేనే పేద కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ప్రతిపక్షాలు అబద్ధపు వాగ్దానాలతో మోసగించే ప్రమాదముందని, ఆ పార్టీల నేతల మాటలను నమ్మి మోసపోరాదని హెచ్చరించారు. రైతులు, మహిళలు, యువతకు అండగా నిలిచేది ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించి జగనన్న ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, నాయకులు మోత్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, యండూరి సుబ్రహ్మణ్యం, తాడంకి రాజేష్, గంటా కోటేశ్వరరావు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



వెంకటాపురంలో నాయకుల ఇంటింటి ప్రచారం

కలిదిండి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ కోరారు. వెంకటాపురంలో నాయకులతో కలిసి ఇంటింట ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, కై కలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, కరేటి భాస్కరరావు, కోలా నాగరాజు, మారుబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే కరపత్రాలు, పోస్టర్లు

పబ్లిషర్లు, ప్రింటర్లతో కలెక్టర్ రాజాబాబు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు చిత్రంలో జేసీ గీతాంజలిశర్మ, డీఆర్వో చంద్రశేఖరరావు

చిలకలపూడి(మచిలీపట్నం): ఎన్నికల నిబంధనల ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటిని ఎన్నికల సంఘం నిబంధనల మేరకే ముద్రించాలని కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో పబ్లిషర్లు, ప్రింటర్లతో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కరపత్రాలు, పోస్టర్లు మొదలైన పత్రాలను ప్రింటింగ్ చేసేటప్పుడు పబ్లిషర్ అడ్రస్సుతో పాటు ప్రతుల సంఖ్య తప్పనిసరిగా ముద్రించాలన్నారు. వ్యక్తిగత విమర్శలు, వ్యక్తిగత దూషణలతో కుల, మత, ప్రాంత విభేదాలు సృష్టించే కరపత్రాలు ముద్రించకూడదని తెజపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 2వేలు జరిమానా విధించవచ్చని చెప్పారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ మాట్లాడుతూ అభ్యర్థుల ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, స్టిక్కర్లు ముద్రణ చేసిన వివరాలు మూడు రోజుల్లో ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు. సమావేశానికి విచ్చేసిన ప్రింటర్లకు నోటీసులు జారీ చేశామని, వీటిలోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ఎం.వాణి, పి.పద్మావతి, దాసి రాజు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపి శిబిరం

గూడూరు: గూడూరులోని భవిత -కేంద్రంలో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు మంగళవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ పి.ఎస్.ఎస్.సూర్య ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారులు బీఎస్‌సీ శేఖర్‌సింగ్, పి.సుబ్రహ్మణ్యం పరిశీలించారు. శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశారు. ఐఈఆర్పీ పి.రమాదేవి, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మచిలీపట్నంటౌన్: ఆర్టీసీ మచిలీపట్నం డిపో పరిధిలో ప్రజారవాణా సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 20వ తేదీ బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం టి.పెద్దిరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు సమస్యలను, సలహాలను తెలియజేయాలని, 99592 25462 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు

కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పి.రాజాబాబు హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మంగళవారం సాయంత్రం పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ నయీం అస్మీతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తనిఖీలు చేయాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. బాల్యవివాహాలపై నిఘా ఉంచాలన్నారు. ఇందుకోసం మహిళా పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసేందుకు ఆరు స్కానింగ్ సెంటర్లకు, రెన్యువల్ కోసం మరో ఆరు స్కానింగ్ కేంద్రాలకు, మూడు సహాయ పునరుత్పత్తి కేంద్రాలకు ఆమోదం తెలిపారు. సమావేశంలో 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నబాబు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ గీతాబాయి, గైనకాలజిస్ట్ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరు

ఎమ్మెల్యే డీఎన్నార్



గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రాష్ట్రంలో ఎన్ని కూటమిలు జత కట్టినా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమం మంగళవారానికి 17వ రోజుకు చేరింది. స్థానిక 16వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇటీవల చిలకలూరుపేట సమీపంలో ఏర్పాటు చేసి కూటమి సభ అట్టర్‌ఫ్లాప్‌గా మిగిలిందన్నారు. సిద్ధం సభలతో వైఎస్సార్ సీపీ బలమేమిటో రాష్ట్రంలో అన్ని పార్టీల నాయకులకు అర్థమైందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ, వైస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రఫీ, నాయకులు బూరుబోయిన మోహనరావు, మూడేడ్ల గౌరి నాయుడు, కాసులు, గంగుల అశోక్, మహ్మద్ గాలిబ్‌బాబు, ఉండ్రమట్ల యేసు, పంజా నాగు, సమయం అంజి, కన్నా రమేష్, బిరుదుగడ్డ లాజర్, తులసి పూర్ణ, పెద్దిరాజులు, బందా నారాయణ, అబ్దుల్ మాలిక్, ఫిర్దోస్ ఖాన్, షేక్ షరీఫ్, మహ్మద్ జబీబ్ వుల్లా, నిమ్మల సాయి, మద్దూరి దుర్గాప్రసాద్, సామిరెడ్డి నారాయణ, అనిల్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, జగన్మోహన్, పాస్టర్ జాషువా జ్యోతి, రవి పాల్గొన్నారు.

మాటకు కట్టుబడే జగన్‌ను ఆశీర్వదించాలి

ఎమ్మెల్యే డీఎన్నార్



సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: మాటకు కట్టుబడే ఏకై క నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెరికెగూడెంలో ప్రజా ఆశీర్వాదయాత్ర మంగళవారం రెండో రోజు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ చెప్పిన పథకం చెప్పినట్లుగా అమలు చేసిన ఏకై క నాయకుడు ముఖ్యమంత్రి జగన్ అని పేర్కొన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, సర్పంచ్ పెరుమళ్ల పద్మావతి సత్యనారాయణ, ఎంపీటీసీ పెరుమాళ్ల లక్ష్మీకాంతం, సోమిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పెరుమాళ్ల రామకృష్ణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బావిశెట్టి స్వామి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి యేసోబురాజు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సర్పంచ్ ఎస్ థామస్, సొసైటీ అధ్యక్షుడు పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంచి చేస్తేనే మద్దతివ్వండి

కైకలూరు: నియోజకవర్గ ప్రజలకు మంచి చేస్తేనే తమకు మద్దతివ్వాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సతీమణి వీరాకుమారి చెప్పారు. శీతనపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ విజయానికి అందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, ఘంటసాల సురేష్, జయమంగళ కాసులు, బందా నారాయణ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



కోనూరువారిపాలెం(మోపిదేవి): కోనూరువారిపాలెంలో మొక్కజొన్న పంటను వ్యవసాయాధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(డీడీఏ) కె. జ్యోతి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో తీసుకోవలసిన, పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఏడీఏ కె. శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి కె. హెప్సిబారాణి, గ్రామ ఉద్యానసహాయకులు యు శ్రీజ, మండల వ్యవసాయ అడ్వైజరీ బోర్డు చైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో కవాతు



కలిదిండి: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు మండలంలోని కోరుకొల్లు, కలిదిండి, మూలలంక గ్రామాల్లో పోలీసులు, కేంద్ర బలగాలు మంగంళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణకుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ప్రియకుమార్, సాయుధ దళాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.